31-8-2006

ప్రెస్ రిలేషన్స్ విభాగం

## నక్షత్ర క్రమం (స్టార్ సిరీస్) బ్యాంకు నోట్ల విడుదల

భారతీయ రిజర్వు బ్యాంకు త్వరలో నక్షత్ర క్రమం బ్యాంకు నోట్లను జారీ చేస్తుంది. ఇవి రూ.10/-, రూ.20/-, రూ.50/- మహాత్మా గాంధీ క్రమం - 2005 నోట్లలో విడుదలవుతాయి. నక్షత్ర క్రమం బ్యాంకు నోట్లు ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.10/-, రూ.20/-, రూ.50/- లను పోలి ఉంటాయి. అదనంగా సంఖ్యాఫలకం లోని పూర్వ ప్రత్యయం (ప్రిఫిక్స్) మరియు క్రమసంఖ్యకు మధ్య నక్షత్రం గుర్తు ఉంటుంది. ఫలితంగా ఈ అంశం తాజా బ్యాంకు నోటు ప్యాకెట్ల జారీలో కనిపిస్తుంది. పాకెట్ల పట్టీ మీద ఉండే నక్షత్ర క్రమం ద్వారా ఆ ప్యాకెట్లలో నక్షత్ర క్రమం నోట్లున్నాయని తెలుస్తుంది. నక్షత్ర క్రమం కలిగి ఉన్న తాజా ప్యాకెట్లలో యధాప్రకారం వంద నోట్లు ఉంటాయి. అడుగున నక్షత్ర క్రమాన్ని సూచిస్తుంటాయి. ఈ నోట్లకు చట్టబద్ధత ఉంది కాబట్టి ప్రజలు వీటిని స్వేచ్ఛగా అంగీకరించవచ్చు, ఉపయోగించుకోవచ్చు.

ఆర్‌బిఐ ప్రస్తుతం తాజా బ్యాంకు నోటు ప్యాకెట్లను క్రమంగా 1 నుంచి 100 సంఖ్య దాకా జారీ చేస్తుంది. ప్రతి బ్యాంకు నోటుకు ప్రత్యేకమైన క్రమసంఖ్య పూర్వ ప్రత్యయంతో ఉంటుంది. ప్రస్తుతం లోపభరితంగా ముద్రితమైన బ్యాంకు నోట్లను ఏ ప్యాకెట్లో అయినా ఉంటే దాన్ని నోటు ముద్రించే ముద్రణాలయాలల్లో అదే సంఖ్య ఉండే మంచి నోటుతో మారుస్తారు. అప్పుడు బ్యాంకు నోట్ల వరస సంఖ్య మారదు. ఈ విధానంలో అదనపు సమయం మరియు వ్యయంతో

పాటు మానవ జోక్యం అవసరం అవుతుంది.

అంతర్జాతీయ అత్యుత్తమ ఆచరణ విధానాలను చేరుకొనే యత్నాల్లో భాగంగా, ముద్రణాలయాలలో వ్యయసామర్థ్యం పెంచి, ఉత్తమ కార్యకలాపసామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా లోపభూయిష్ట బ్యాంకు నోట్ల పునర్ మార్పిడికి నక్షత్ర క్రమ సంఖ్యా విధానాన్ని భారతీయ రిజర్వు బ్యాంకు ప్రవేశ పెడుతోంది. ఈ విధానాన్ని ఈ ఏడాది ఏప్రిల్‌లో 2006-07 ఏడాది పథక ప్రకటనలో ప్రకటించింది.

అల్పనా కిల్లావాలా
చీఫ్ జనరల్ మేనేజర్

ప్రెస్ సమాచారం : 2006-2007/307